అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానంగా పనిచేస్తున్న కేపి స్పందన ఫౌండేషన్, జబ్బు బారిన పడి, ప్రమాదానికి గురై, కష్టాల్లో ఉండి పూట గడవటం కష్టమైన బోరుభద్ర కు చెందిన సిత్తిరి శ్రీరాములు కు 2000 రూపాయలతో పాటు 25 కీలోల బియ్యం, 35 రకాల నిత్యావసర వస్తువులు తక్షణ మందుల ఖర్చుల నిమి త్తం 2000 రూ పా యలు అంద జేశారు. ఈ మొత్తాన్ని బడే శ్రీనివాస రెడ్డి సమకూర్చారు. సమస్య ఏదైనా సత్వరమే స్పందించి సాయం అందించడమే మా లక్ష్యమని అధ్యక్షులు షణ్ముఖ రావు, సర్పంచ్ భూషణరెడ్డి, శివారెడ్డి, సూర్య ప్రకాష్, సింహాచలం, కొప్పల జోగారావు, రాంబాబు, సభ్యులు తెలిపారు.

పలాసలో ఉద్రిక్తత

- టీడీపీ, వైసీపీ నాయకులు పరస్పర దాడులు
- మాజీ మంత్రి డా.సీదిరి హౌస్ అరెస్టు
- కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద భారీగా పోలీసు మోహరింపు

విశాలాంధ్ర - పలాస : పలాస లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. టిడిపి, వైసీపీ నాయకులు పరస్పర దాడులు చేసుకోగా సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న బాలిక, ఆమె తల్లిపై ఈవెంట్ నడుపుతున్న టీడీపీ నాయకుడు దాడి చేసిన ఘటనపై మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు పోలీస్ స్టేషన్ ముట్టడికి పిలుపునివ్వడంతో పలాసలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజును ఆయన ఇంటి వద్ద హౌస్ అరెస్టు చేయగా కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. పలాస మండలం వీరభద్ర పురం గ్రామానికి చెందిన కొర్ల విష్ణు చౌదరి కెటి రోడ్డు పై శనివారం రాత్రి వెళ్తుండగా కాశీబుగ్గ అప్పయ్య దొర విగ్రహం వద్ద మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అనుచరుడు అల్లు వెంకటరమణతో పాటు వైసిపి నాయకులు నిల్చుని ఉన్నారు. అటుగా వెళ్తున్న కొర్ల విష్ణు చౌదరి, అల్లు వెంకటరమణ మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో కొర్ల విష్ణు చౌదరికు గాయాలు కాగా తన పై కత్తితో దాడి చేశాడని అల్లు వెంకటరమణ కాశీబుగ్గ పోలిసులకు పిర్యాదు చేసేందుకు వెళ్ళాడు. ఇంతలో గాయాలతో విష్ణు చౌదరితో పాటు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. గాయాలతో ఉన్న టిడిపి నాయకుడుని వైద్య వరీక్షల

కోసం పంపించకుండా మాజీ మంత్రి అనుచరుడు అల్లు వెంకటరమణకు పోలీసు స్టేషన్ లో కూర్చోపెట్టి మర్యాదలు చేస్తారా అంటూ టిడిపి నాయకులు పోలీసులతో వాగ్వాదం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ లో ఉన్న అల్లు వెంకట రమణతో పాటు మాజీ మంత్రి మరో అనుచరుడు మొదలవలస మన్మధరావులపై స్టేషన్ లో టిడిపి నాయకులు దాడి చేశారు. ఇదిలా ఉండగా కొర్లాం గ్రామానికి చెందిన బాలిక, ఆమె తల్లి తమ పై శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దాడి చేసిన ఘటన పై మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు స్పందిస్తూ పలాస నియోజకవర్గంలో బాలికలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కాశీబుగ్గ డిఎస్పీ శ్రీనివాసరావు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పోలీస్ స్టేషన్ కు రాకుండా కాశీబుగ్గ సిఐ డి.మోహనరావుతో పాటు కాశీబుగ్గ డివిజన్ వరిధిలో ఉన్న సిఐలు, ఎస్సైలు ఆయన ఇంటి వద్దకు చేరుకుని హౌస్ అరెస్టు చేశారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఇంటి వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలిసులు వ్యవహార శైలిను వైసీపీ నాయకులు తప్పుబట్టారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ గౌతు శిరీష డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు బాలిక, తల్లి పై దాడి చేసిన టిడిపి నాయకుడు పై పోక్సో చట్టంపై అరెస్టు చేయాలని, నా అనుచరులను పోలిస్ స్టేషన్ లో దాడి చేసిన వారిపై హత్య చట్టం కింద కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరడంతో ఈ విషయం పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి వారి పై కేసులు నమోదు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఉద్రిక్తత పరిస్థితి సద్దుమణిగింది.

నవంబరు నుంచి నైపుణ్య గణన

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నవంబర్ మొదటి వారం నుండి జిల్లాలో నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్)కు శ్రీకారం చుడుతున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నైపుణ్య గణన దేశంలోనే తొలి సారి మన రాష్ట్రంలో చేయబోతున్న ఒక గొప్ప ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 29వ తేదీన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దీని కోసం మాస్టర్ ట్రైనర్ల ఎంపిక ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. పూర్తి స్థాయి శిక్షణ అనంతరం వారంతా మండల, మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో మండల స్థాయిలో వున్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తారని, సంబంధిత వివరాలు నైపుణ్యం అనే అప్లికేషన్ (యాప్) ద్వారా సేకరిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలు మానవ వనరుల వివరాలు బేరిజు వేసుకొని తగిన ప్రణాళికలు రూపొందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో వున్న 15 నుండి 59 వయసు మధ్య వున్న నైపుణ్యం గల వ్యక్తుల వివరాలు సేకరించి తద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ గణన పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, జిల్లా ఉపాధి అధికారిని నోడల్ అధికారులుగా నియమించామని, సచివాలయ సిబ్బందిని ఇందులో భాగస్వాములుగా చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక గోపినాథపురం సమీపంలో శనివారం రాత్రి జూద మాడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ రఘునాథరావు వారి సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో సిగిలిపల్లి సాయిబాబా, కోరాడ రాము, సేపాన గోవిందరావు, బమ్మిడి గురునాయుడు, పట్నాన గోవర్ధనరావు, సర్లాన బాలకృష్ణ అనే ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి దగ్గర నుండి 48,060 రూపాయలు నగదు, ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై ఎఫ్ఆర్ఐ 441 పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 108 సిబ్బందికి ఘన సన్మానం

విశాలాంధ్ర - మందస : లయన్స్ క్లబ్ హరిపురం ఆధ్వ ర్యంలో ఆదివారం పలాస డివిజన్ 108 మందస సిబ్బంది మురళి మోహన్, గోపాలకృష్ణ, శంకర్, రామ చంద్ర, సత్యంల సేవలను అభినందిస్తూ దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ బి.హరిప్రసాద్, ఓయి జగన్ సిబ్బంది ఎన్. వెంకటరావు, ఎ.మోహనరావులు పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ హరిపురం కోస్టల్ ఆధ్వర్యంలో హరిపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులు కూర్చోడానికి. సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బైరిశెట్టి గున్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ. వైఎస్ఎన్ మూర్తి. కోశాధికారి. ఎం.లక్ష్మణ్.కోర్ల కన్నారావు.. కె.దశరద. పి. ప్రదీప్. జె.రాము,పుల్ల.వాసు.ఎం.అశోక్, లయన్స్ క్లబ్. జె సి.హేమ చందర్ .ఆర్. పాపారావు .డా. జోగినాయుడులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుదలను వెంటనే విరమించాలి

సీపీఎం నేతల డిమాండ్

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఇంధన సర్దుబాటు చార్జీల ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ పంప్‌సెట్లుకు స్మార్ట్ మీటర్లు తొలగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోంపేటలో సీపీఎం పార్టీ తరపున ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి వక్తలు మాట్లాడారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ర్యాలీ ప్రారంభించి కవిటి రోడ్డులో శైలజ కల్యాణ మండపం వరకు కొనసాగించారు. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు దుంపల కృష్ణారావు ఆవిష్కరించారు. ఇటీవల మృతి చెందిన అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం తులసీదాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో వివిధ రూపాల్లో వేసిన విద్యుత్, ఇతర భారాలను తగ్గిస్తామని, చార్జీలను పెంచబోమని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి అధికారంలోకి రాగానే హామీలను తుంగలోకి తొక్కిందని దుయ్యబట్టారు. సుమారు 6072 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధం కావడం సహించేది లేదన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి మరో 11వేల కోట్ల రూపాయలు కూడా సర్దుబాటు చార్జీల రూపంలో ప్రభుత్వం ప్రజల నెత్తిన రుద్దనున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యుత్ కంపెనీల దోపిడీకి పాలకులు వంత పాడుతూ సహకరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ వ్యవహారాల్లో పాలకుల అవినీతి విధానాల వల్ల ప్రజలపై ఎనలేని భారం మోయాల్సి వస్తుందని పేర్కొన్నారు. వెంటనే ఇటువంటి నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జుత్తు సింహాచలం, సంగారు లక్ష్మినారాయణ, టి.పాపారావు, హేమయ్య, పి. చిరంజీవి పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన ఏబీవీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర - టెక్కలి : నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై రాముని ఆదివారం టెక్కలి ఏబీవీపీ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పరిస్థితుల గురించి ఎస్ఐకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొన్ని మురళి, శ్రీకాకుళం ఎస్ఎఫ్డీ కన్వీనర్ మదన్ కుమార్ మొదలగు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ కలయక

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు అపూర్వ కలయక ఆదివారం జరిగింది. 1982-1993 విద్యాసంహత్సరంలో చదువుకున్న పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు కలుసుకొని ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు విజయానంద్, రామముని కృష్ణారావు, రవికుమార్, రాజశేఖర్, బీవీ ఎస్ గిరిధరరావు, దామోదర్ రావు, భానుప్రకాస్ తో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ రామ్మోహన్‌నాయుడు దృష్టికి 'పేట' సమస్యలు

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రీకాకుళం ప్రజాసదన్‌లో ఆదివారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం ఎంపి,కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు నియోజకవర్గ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో రాజుల చెరువు పరిస్థితి దారుణంగా వుందని, గత 2014వ సంవత్సరంలో ప్రారంభించిన పనులు సగంలోనే నిలిచిపోయాయని, వైసిపి ప్రభుత్వం చెరువు పనులు అసలు చేపట్టలేదని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో సాగునీటి కాలువలు, చెరువు కల్వర్టుల పనులు శిధిలావస్థకు చేరాయని, వాటిని పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాల్సిన అవసరం వుందని అన్నారు. దీనితో పాటు పలు గ్రామాలకు రహదారులు నిర్మాణం చేయాలని, వర్షాకాలంలో వంశధార వరద నీటికి పోలాకి మండలంలో వ్యవసాయ భూములు ముంపుకు గురి అవుతున్నాయని, వీటిని ముంపు నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముఖి పోటీల్లో బుడితి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - జలుమూరు : జిల్లా స్థాయిలో జరిగిన చెకుముఖి పోటీల్లో సారవకోట మండలం బుడితి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు స్థానం సాధించారు. మండలానికి ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు, సైన్స్ ఉపాధ్యాయులు ఉషారాణి, కళ్యాణి, జెబీటీ పాఠశాల వ్యవస్థాపకుడు జోకుమాంతి మోహన్ గాంధీ, పలువురు ప్రజలు అభినందించారు.

గంజాయితో పట్టుబడ్డ నలుగురు అరెస్ట్

- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి - డీఎస్పీ వివేకానంద

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణ పరిధిలోని కంద్రవీధి దారిలో ఉన్న స్మశాన వాటిక వద్ద గంజాయి తో నలుగురు వ్యక్తులను ఎస్ఐ కే.వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అదుపు లోకి తీసుకొని అరెస్ట్ చేశారు. వారితో పాటు గా ఉన్న మరో ముగ్గురు తప్పించుకుని పారి పోయినట్టు వారిని గుర్తించమని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని డి.ఎస్. పి వివేకానంద్ తెలిపారు. ఆదివారం సాయం త్రం డి.ఎస్.పి విలేకరులతో మాట్లాడుతూ అరెస్ట్ అయిన వారిలో శ్రీకాకుళం షేక్ అరీఫ్, పర్లాకిమిడికి చెందిన సాకిపల్లి పవన్, కంద్రి వీధికి చెందిన కారుణ్య జగదీష్‌లతో పాటు ఓ మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొన్నారు. ఎస్సై కె.వెంకటేష్‌కి కొంతమంది వ్యక్తులు ఒన్ వే జంక్షన్ కు దగ్గరలో కంద్రపేట వెనక ఉన్న శ్మశాన వాటిక వద్దకు నిషేదిత మాదక ద్రవ్యం అయిన గంజాయి తీసుకువస్తారని ఖచ్చితమైన సమాచారంవున్నందున సిబ్బం దితో కలిసి అక్కడికి చేరుకుని అనుమానిత వ్యక్తులను గుర్తించి పట్టుకునే లోగా ఒక ము గ్గురు వ్యక్తులు తప్పించుకు పారిపోయినట్లు డీఎస్పీ వివరించారు. వీరిని పట్టుకుని ప్రశ్నిం చగా వారు అందరూ తీన్మార్ డప్పులు, క్రికెట్ మరియు ఈవెంట్ ల సమయమ లో పరిచ యం అయినట్లు, వారి అందరికీ గంజాయి అలవాటు ఉన్నట్లు, వారు గత కొన్నాళ్లు నుండి గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారని అన్నారు. వారికి ఒడిషా రాష్ట్రం పర్లా కిమిడి కి చెందిన సీత అను మగ వ్యక్తి వద్ద గంజాయిని వారిలో ఒకరైన సాకిపల్లి పవన్ కొని దానిని శ్రీకాకుళం, ఆమదాలవలస తెచ్చి వారి స్నేహితులు ద్వారా పాకెట్ రూపంలో చేసి ఆమదాలవలస మరియు శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో అదిక లాభాలకు అమ్మి డబ్బులు సంపాది స్తున్నట్లు, తెలుసుకున్నా రు. వారి వద్ద నుంచి 5 కేజీల 200 గ్రాములు గంజాయి పట్టుకొని వారి స్నేహితులతో శ్మశా న వాటిక వద్ద ఉండగా సమాచారం మేరకు ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి 18 వందల నగదు, రెండు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు, ఒక కీప్యాడ్ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై అప్రమత్తంగా ఉండాలని చిన్న వయసులో మత్తుకు బానిసై జీవితాలు పాడు చేసుకుంటున్నారని బాధ్యత వారిపై ఉంద న్నారు. జిల్లా ఎస్పీ మహేష్ రెడ్డి సూచనల మేరకు నిత్యం గస్తి తిరిగి మాటకద్రవ్యాలు తరలిస్తున్న వారిని పట్టుకుంటున్నామని వివరించారు. మైనర్ బాలుడు ను జువైనల్ కోర్టుకు తరలించినట్లు, వారిని కోర్టుకు తర లిస్తున్నామని తెలిపారు.

యువత మాదకద్రవ్యాల బారిన పడకండి : చిన్న వయసులోనే యువకులు మాదకద్ర వ్యాల బారిన పడుకున్నారని అటువంటి వారిని గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా చేస్తున్నామని డి.ఎస్.పి వివేకానంద తెలిపారు. మాదక ద్రవ్యాల బారినపడి యువత జీవితాన్ని చిత్తు చేసుకుంటున్నారని అటువంటి మత్తు జోలికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చా రు. అలాగే రాత్రి 11 గంటలకు దాటిన తర్వా త రోడ్లపై తిరిగేందుకు నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర కారణాలు ఉంటే తప్ప రోడ్లపై తిరుగ రాదని అన్నారు. ఉద్యోగ వ్యక్తిగత ధ్రువీకరణ(గుర్తింపు) కార్డు పోలీసు లు అడిగిన సమయంలో చూపించాలని లేకుంటే అటువంటి వారిపై చర్యలు తీసుకో బడతాయి అన్నారు. అలాగే పట్టణంలోని ప్రతి వ్యాపార కేంద్రాల వద్ద హైడెన్సిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిం చారు. ఇప్పటికే వ్యాపారులకు అందుకు త గిన సూచనలు చేస్తామని విధిగా సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన కూ డళ్ళు, వ్యాపార ప్రదేశాలు,దాబాలు తదితర ప్రాంతాల్లో ఈ కెమెరాలు ఏర్పాటుతో నేర నియంత్రణ చేయవచ్చని వివరించారు. ఆయనతోపాటు సిఐ పి సత్యనారాయణ, ఎస్ఐ వెంకటేశ్ సిబ్బంది ఉన్నారు.

నేడు జలుమూరు మండలంలో ఎమ్మెల్యే రమణమూర్తి పర్యటన

విశాలాంధ్ర - జలుమూరు : మండలం గుండువలస గ్రామంలో సోమవారం జరిగే రెవెన్యూ సదస్సులో స్థానిక శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొంటారని పార్టీ కార్యాలయ సమాచారం. అలాగే ఇదే మండలం కరవంజ గ్రామంలో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధికారులతో పాటు మండల స్థాయి గ్రామస్థాయి తెలుగుదేశం పార్టీ నేతలు అభిమానులు కార్యకర్తలు, పాల్గొవాలని వారు కోరారు.

బాణాసంచా దుకాణాలను పరిశీలించిన ఎస్ఐ లావణ్య

విశాలాంధ్ర - జలుమూరు : నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో దీపావళి పర్వదిన సందర్భంగా బాణా సంచా సామానులు అమ్ముకోవడానికి ప్రభుత్వ అనుమతి కోసం స్థానికులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం అనుమతి ఇవ్వ డంతో వారు అమ్మే స్థలాన్ని గీడ్డంగుల వరిస్థితులను పాతపట్నం సబ్ ఇన్స్పెక్టర్ బి.లావణ్య ఆదివారం పరిశీలించారు. ధృవీకరణ పత్రాలు ప్రకారం ఎక్కడ స్థలం ఇతర విషయాలపై యజమానితో మాట్లాడారు. ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా చూసుకోవాలని ఆమె సూచించారు.

108 సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర - మందస : మందస 108 సిబ్బంది మురళీమోహన్, గోపల క్రిష్ణ, సంకర రామచంద్ర, సత్యంలకు లైన్స్‌క్లబ్ హరిపురం ఆధ్వర్యంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. హరిపురం కమ్యూనిటీ హెల్త్ సెంటరులో రోగులు కూర్చోడానికి సిమ్మెంట్ బెంచీలు అంద జేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బైరశెట్టి గున్నయ్య, సెక్రటరీ వై.మూర్తి, ఎం.లక్ష్మణ్, కొర్ల కన్నారావు, కె.దాశరథి, పి.ప్రదీప్, జె.రాము, పి.వాసు, ఎం.అశోక్, ఆర్.పాపారావు, డాక్టర్ జోగినాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - మందస : అనంతపురం జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు ఇస్కాన్ సభ్యులు దుర్మరణం పాలైన విషాదకర ఘనట తెలిసిందే. ఈ ఘటనలో మందస మండలం బాహడపల్లి గ్రామానికి చెందిన బి.టెక్ విద్యార్థి బి.షన్ముఖరావు (21) మృతి చెందారు. ఇస్కాన్ ఆలయంలో భక్తునిగా ఉంటూ సంకీర్తనలకు వెళ్లి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మారకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా పాతపట్నం ఎస్ఐ లావణ్య

విశాలాంధ్ర - జలుమూరు : ఒడిస్సా పలు ప్రాంతాల నుండి ఆంధ్రకు దిగుమతి అవుతున్న గంజాయి, ఇతర మారకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఒడిస్సా ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన పాతపట్నం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘాఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ బి లావణ్య తన సిబ్బందితో చెక్ పోస్ట్ వద్ద అనేక వాహనాన్ని తనిఖీ నిర్వహించారు. ఎటువంటి ఎగుమతులకు పాల్పడిన అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య హెచ్చరించారు.

ఇదేనా ప్రజలకు మీరన్న దీపావళి కానుక

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్రంలోగల పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు సర్దుబాటు చార్జీల పేరున 6 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపడం అన్యాయమని, ఇది చంద్రబాబు మార్క్ పాలన కు నిదర్శనమని వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక ఆమదాల వలస లోగల "జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు తనకు అధికారం ఇస్తే విద్యుత్ ఛార్జీలు పెంచనని ఊదరకొట్టిన వ్యక్తి, అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే మాట మార్చి విద్యుత్ ఛార్జీలు పెంచుకోవటానికి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు అనుమతులు ఇచ్చారని రవికుమార్ తెలిపారు. ఛార్జీలు పెంపు విషయం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు వైయస్ షర్మిల విషయాన్ని తన మీడియా ద్వారా ప్రచారం చేయిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తు న్నారని రవికుమార్ విమర్శించారు. చంద్ర బాబు అధికారంలోకి వచ్చిన ప్రతిసారి విద్యుత్ చార్జీలు భారీగా పెంచటం పరిపాటి అని, గతంలో విద్యుత్ ఛార్జీలు పెంపునకు నిరసనగా ర్యాలీ తీసిన రైతులపై కాల్పులు జరిపించిన బషీర్ బాగ్ ఘటన ప్రజలు ఎప్పటికీ మరచిపోరని రవికుమార్ అన్నారు. ప్రశ్నిస్తానని రాజకీయల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ తన పదవిని కాపాడు కోవటం కోసం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను నిలదీ యకుండా చంద్రబాబు మోచేతి నీళ్ళు తాగుతున్నారని, కనీసం జనసేన కార్యకర్తలకు జరుగుచున్న అవమానాలను కూడా పవన్ కళ్యాణ్ పట్టించుకోవడం లేదని రవికుమార్ దుయ్య బట్టారు. ఆయనతోపాటు వైసిపి ప్రచార విభాగం శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, అన్నెపు క్రిష్ణ, రాఘవేంద్ర రావు తదితరులు ఉన్నారు.

కొన్న శ్రీనివాసరావును పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు కుమారుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు ఆదివారం నరసన్నపేట మండలం, బుచ్చిపేట గ్రామం వెళ్లి కొన్న శ్రీనివాసరావును సీపీఐ నాయకులు పరామర్శించిన ఆయన కుమారుడు మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సీపీఐ నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, చిక్కాల గోవిందరావు, టి. తిరుపతిరావు, నిమ్మాడ కృష్ణమూర్తి, బమ్మిడి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట సాగిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు



విశాలాంధ్ర - జలుమూరు : శాసన సభ్యునిగా అనుభవం అనుకున్నంత లేకపోయినా మొట్ట మొదటగా శాసనసభలు అడుగుపెట్టిన పాతపట్నం నియోజక వర్గ శాసన సభ్యులు మామిడి గోవిందరావు నిరంతరం ప్రజా సమస్యలపై పోరుబాట పట్టడం ప్రజలు ఆనందం వ్యక్త పరుస్తు న్నారన్నారు. తన నియోజకవర్గంలో కొత్తూరు, ఎల్ఎన్‌పేట పాతపట్నం, మెలియాపుట్టి, హిరమండలం ఉన్నాయి. ఎన్నికల ముందు సామాన్య కార్యకర్తగా ప్రజలకు అనేక సేవలు చేస్తూ ప్రజలు మనల్నిపొంది అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు సంపాదించి 2024 జరిగిన ఎన్నికలలో పార్టీ టిక్కెట్ తెచ్చుకుని శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన మరుచట రోజు నుండి మొట్టమొదట శాసనసభ్యునిగా శాసనసభలో అడుగుపెట్టి తిరిగి వచ్చిన వెంటనే నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో ప్రజలు కార్యకర్తల కోసం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం ప్రతి మండలంలో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల సమస్యలపై పోరు సాగించడం ప్రజానీకం ఆనంద వ్యక్తపరిచారు నూతనంగా ఎన్నికైన మామిడి గోవిందరావు ఏమి సాధించగలడు ఏమి చేయగలడు అని ఎందరో అనుమాన వ్యక్తపరిచిన దానికి భిన్నంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రతినిత్యం సమస్యలతో పోరాటం సాగిస్తున్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు నాలుగు పాఠశాల మంజూరు చేస్తే రెండు పాఠశాలలు పాతపట్నంకు రావడం గర్వకారణంగా నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో అగ్నిమాపక కేంద్రం రైతు బజారు మెలియాపుట్టిలో ఐటీడీఏ ఇతర మండలాల్లో అక్కడ ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూ ప్రజల మన్నన పొందడం గర్వకారణం ఆయనను కలిసిన విశాలాంధ్ర విలేకరుతో మాట్లాడుతూ పార్టీలో రాకముందు ప్రజాసేవపై ప్రయాణం సాగించిన తాను ప్రజలు భగవంతుడు పార్టీ ఇచ్చిన ప్రేమ అనురాగాలతో నియోజకవర్గానికి న్యాయం చేస్తానని అన్నారు కేంద్ర విమానయా శాఖ మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ, సూచనల మేరకు మరింత అభివృద్ధి సాధించే లక్ష్యంగా ప్రయాణం సాగిస్తానని అన్నారు.

బీల లేకపోతే బతుకు బేల : పుస్తక పరిచయ సభలో వక్తలు

విశాలాంధ్ర - సోంపేట : ఉద్యమాల గడ్డగా పేరొందిన శ్రీకాకుళం జిల్లాలో థర్మల్ ఉద్యమంతో మరో పోరాటం చేపట్టి ఉద్దానం నడిబొడ్డున కాలుష్య కర్మాగారంగా చెప్పబడే థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును అడ్డుకున్న పర్యావరణ పోరాటం చరిత్రలో లిఖింపదగిన మరో ప్రస్థానంగా చెప్పవచ్చు. అటువంటి మహోత్తర ఉద్యమాన్ని ఉద్దానం ప్రాంతీయులకు జీవనాడి వంటి బీల ప్రాముఖ్యతను వివరిస్తూ మానవహక్కుల వేదిక ప్రతినిధి కె.అనూరాధ రచించిన మన బీల కోసం... బతుకు కోసం పుస్తకాన్ని ఆదివారం సోంపేటలో పర్యావరణ పరిరక్షణ సంఘం మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ యారాడి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రచయిత అనురాధ మాట్లాడుతూ ప్రపంచంలోనే పర్యావరణానికి ఎంతగానో మేలు చేసే చిత్తడి నేలలు సోంపేట ప్రాంతంలో బీలగా పిలవబడడం ఎంతో అరుదైన గొప్ప విషయమని అన్నారు. అటువంటి వేలాది ఎకరాల బీల పర్యావరణ సమతుల్యతలో ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తూ చుట్టుప్రక్కల ప్రాంతాలకు జలవనరులు మరింత పెంపొందించేలా, పంటలకు ఎంతో మేలు చేసేలా ప్రజల తాగునీటి, సాగునీటి కొరత తీర్చేలా తరతరాలుగా ఎంతో విశిష్టత సొంతం చేసుకున్న బీల ప్రాముఖ్యం అనన్య సామన్యమని పేర్కొన్నారు. ఇటువంటి బీలలో అనేక రకాల విశిష్టత గల జంతువులు, పక్షులు కీటకాలకు నిలయమని పేర్కొన్నారు. వీటితో పాటు ఔషధ గుణాలు కలిగిన విశిష్టమైన మొక్కలకు బీల ఒక ప్రత్యేక స్థావరమని అన్నారు. అటువంటి బీల ఈ ప్రాంతంలోనే ఉండడం చుట్టుప్రక్కల లక్షలాది జనాభాకుచెప్పలేని అదృష్టమని అన్నారు. అటువంటి ప్రాముఖ్యత కలిగిన బీలలో లక్షలాది జనాభా బతుకు తెరువుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయపడే భూముల్లో విషతుల్యమైన థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు పాలకులు సంకల్పించడం ఈ ప్రాంత ప్రజలు ఐక్యంగా అటువంటి నిర్ణయాలను, ప్రయత్నాలను తిప్పి కొట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఇటువంటి నేపథ్యం తనను ఎంతగానో ప్రేరణ కలిగించిందని పేద బతుకులపై గుదిబండలా మారనున్న థర్మల్ కర్మాగారాన్ని అడ్డుకోవడం అసామాన్య విషయమని అన్నారు. డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు బతుకునిచ్చే బీలతల్లిని కాపాడుకోవడంలో సోంపేట పరిసర ప్రాంతాల ప్రజల సమిష్టి పోరాటం ఎనలేనిదని అన్నారు. అటువంటి పోరాటానికి మానవహక్కుల వేదికతో పాటు వివిధ పర్యావరణ సంస్థలు ఇచ్చిన తోడ్పాటు ఎనలేనిదని పేర్కొన్నారు. బీలను సంరక్షించుకోవడం ఎంతో అవశ్యమని అటువంటి ప్రయత్నంలో విజయం సాధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రధాన శివాజీ, సనపల శ్రీరామ్మూర్తి, మానవహక్కుల వేదిక ప్రతినిధులు జగన్నాధరావు, రాములు, బల్లెడ కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా రచయిత అనురాధ, మానవహక్కుల వేదిక ప్రతినిధులు రాములును ఈ సందర్భంగా దుశ్శాలువలు కప్పి సన్మానించారు.

పోలీసుల సమక్షంలో రాజకీయ దాడులు

భయాందోళనలో జంట పట్టణాల ప్రజలు

టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య కొట్లాటలు ..!

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో రాజకీయ దాడులు పెరిగి పోతున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల తర్వాత రాజకీయ ప్రత్యర్థులు జూలు విధుల్చుతున్నారు. వైసిపి పాలనలో తమకు జరిగిన అవమానాలను, కక్ష సాధింపు చర్యలను బదులు తీర్చుకునేందుకు పాలక పక్షం కార్యకర్తలు ప్రయత్నిస్తుండగా తమ పాలనలోనే ప్రత్యర్థి వైసిపి కార్యకర్తలు రెచ్చిపోవడం చూస్తుంటే పాలక పక్షం కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. పలాస నియోజకవర్గం కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అధికార టిడిపి ప్రతిపక్ష వైసీపీ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు బాహటంగా కోట్లాడుకుంటున్నారు. దీంతో శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నడిరోడ్లపై రెండు పార్టీలు కార్యకర్తలు, మద్దతుదారులు వాదోపవాదనలు, పాత కక్షలతో ఇరువర్గాలు దాడులు చేసుకుంటున్నారు. ఇది చాలక కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల సమక్షంలోనే రాజకీయ ప్రత్యర్థులపై దాడులు జరుగుతున్నాయంటే ఇక్కడి రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉందనేది అద్దం పడుతోంది. పోలీస్ స్టేషన్లోనే కొట్లాటలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉందనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. స్థానికంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. టిడిపి వైసిపిల మధ్య ఘర్షణలు కోట్లాట్లకు దారి తీసిన అంశాలపై ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. పలాస కాశీబుగ్గలో అసలేం జరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పలాస కాశీబుగ్గ పరిసర ప్రాంతాల్లో అనేక ఘోరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భయం గుప్పెట్లో ప్రజానీకం వణికి పోతున్నారు. ఇటీవల ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడి ఘటన మరువక ముందే శనివారం మరో మైనర్ బాలిక ఆమె తల్లిపై దాడులు జరిగాయి. ప్రశాంతంగా ఉండే పలాస కాశీబుగ్గలో ఇలాంటి వరుస సంఘటనలు వారం రోజుల్లో జరగడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాశీబుగ్గ కేటి రోడ్ లో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద వైసీపీ నాయకులు అటుగా వెళుతున్న టిడిపి చెందిన కార్యకర్త మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది వర్గాలు దాడులకు పాల్పడడంతో టిడిపి కార్యకర్తకు గాయాలయ్యాయి. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ కు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు రావడంతో వైసిపి కార్యకర్తలపై టిడిపి కార్యకర్త పిడుగుద్దులు ముష్టి ఘతాలతో బీభత్సం సృష్టించడంతో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణమంతా రణరంగంగా మారింది. తీవ్ర ఉద్రిక్తత ఏర్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఇరు పార్టీలకు చెందిన బాధితులు పోలీసులకు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలా ఉండగా నియోజవర్గంలో మరో దాడి జరిగింది. వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు మాజీ సర్పంచ్, జీడి రైతు సంఘం నాయకులు అంబటి రామకృష్ణపై అదే గ్రామానికి చెందిన ఎంపల్లి పాపారావు దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామకృష్ణ కూడా పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇది అలా ఉండగా ఎన్నడు లేని సంస్కృతి పలాస నియోజవర్గంలో పొడచూపుతుంది. గత పాలకుల హయాంలో లేని విష సంస్కృతి ఈ ఐద్దేళ్లలో మర్రిచెట్టు ఊడల్లా పెరిగిపోతుంది. దీనిని నివారించకపోతే భవిష్యత్తులో మరిన్ని దాడులు పెరిగిపోవచ్చని ప్రజలు భావిస్తున్నారు. నేరాలు అదుపు చేయవలసిన పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రశాంతంగా ఉన్న పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో వైసిపి నుండి కొంతమంది టిడిపి నుండి కొంతమంది వలనే శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు దాపరించాయని వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తే పలాస కాశీబుగ్గ ప్రశాంతంగా మారుతుందని లేకుంటే పరిస్థితులు చేయి దాటి పోవచ్చని ప్రజలు భావిస్తున్నారు. ఆ దిశగా పోలీసులు చర్యలు తీసుకుంటారో లేదోనని ఎదురుచూస్తున్నారు.

ఆహార పదార్థాలపై నిఘా కరువు

ఫుడ్ ఇన్స్పెక్టర్ చిరునామా గల్లంతు

విశాలాంధ్ర - జలుమూరు : ప్రస్తుత తరుణంలో ప్రతి గ్రామంలో రోజురోజుకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పెరిగిపోయి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు ప్రతి కూడలి ప్రతినిత్యం అనేక ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజలకు అమ్మకాలు సాగిస్తున్నారు. వేడివేడిగా రుచికరంగా ఉండడంతో కుటుంబాలు సమేతంగా వాటిని ఆరగిస్తున్నారు. వ్యాపారులు వాడే నూనె చనగపిండి ఇతర పదార్థాలు ఎంత నాసిరకంమి అయినా ప్రజలు అర్థం చేసుకోలేదు వాటిని పర్యవేక్షించవలసిన అధికారులు ఎక్కడ ఉన్నారో ఎవరికీ తెలియని పరిస్థితిలో ఉంది గతంలో నెలకు 15 రోజులకు గ్రామాల్లో పర్యటించి తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసేవారు నేడు అలా కాకుండా కార్యాలయంలో కూర్చొని వ్యాపారుల చేత కాస్త కోస్తా అపరాధ రుసుము వేసుకుంటున్నందున వ్యాపారులు ఇస్తరాజ్యం అయిపోయింది అలాగే చిన్న కిరాని వ్యాపారులతో పాటు పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లలో కూడా ముందుకి మార్కెట్ వెనక్కి వస్తువులు తయారు ప్యాకింగ్ లు తెచ్చి సీన్లు వేసి ధరలు స్టిక్కర్లు అంటించడం ఆనవాయితీగా మారిపోయింది వ్యాపారంలో అనర్థపదార్థాలు అమ్మకాల్లో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అనేక విమర్శలు వస్తున్నాయి ఇక ప్రతి వారపు సంతల్లో అమాయక ప్రజలకు రంగు పూసి అనేక పిండి పదార్థాలు అమ్మకాలతో మోసం చేస్తున్నారు ఇంత జరుగుతున్నా అధికారులు ఎక్కడ ఉన్నారో వినియోగదారులకు తెలియడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

పట్టపగలే మహిళ మెడలో గొలుసు మాయం

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో బెలమర గ్రామానికి చెందిన పొట్నూరు కనక రత్నం ఈమె సాయంకాలం సమయములో మరో ఇద్దరు మహిళలతో వాకింగ్ కు వెళ్తూ ఉంటారు. ఇది గమనించిన దుండగులు బైక్ పై వేగంగా వెనుక నుంచి వచ్చి కనకరత్నం మెడలో బంగారం చైన్ ను తెంచి పరారయ్యారు. వెంటనే స్థానికులు బైకులపై వెంబడించిన ఫలితం లేదు. పోలీసులకు సమాచారం మేరకు రంగంలో దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో గాంధీనగర్-4 వీధికి చెందిన ఒక వ్యక్తి గుండెపోటుతో శనివారం సాయంత్రం మృతి చెందారని పోలీసులు తెలిపారు. పోలాకి మండలం కెల్లవానిపేట గ్రామానికి చెందిన కరుకోల రమేష్(41) గత ఇరవై సంవత్సరాల నుండి ఇండియన్ ఆర్మీలో జవాన్‌కు పనిచేస్తున్నారు. నాటి నుండి ఆయన తన కుటుంబ సభ్యులతో నరసన్నపేట పట్టణంలో గాంధీనగర్-4వ వీధిలో తన భార్య, దమయంతితో నివాసముంటున్నారు. వారికి ఇరువురు పిల్లలు వున్నారు. అయితే గత శనివారం సాయంత్రం మంచంపై నుండి క్రిందకు పడి, చేతులు, కాళ్ళు కొట్టుకున్న సమయంలో మృతుడు భార్య, దమయంతి హుటాహుటిన స్థానిక ప్రైవైటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించందని వైద్యులు చెప్పటంతో, పట్టణంలో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి రమేష్‌ను తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు చెప్పారని దమయంతి తెలిపారన్నారు.మృతుని భార్య దమయంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్ నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఏఈఓల స్థాయి తగ్గించడం సరికాదు

విశాలాంధ్ర - ఆమదాలవలస : వ్యవసాయ శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో స్థాయిని తగ్గించడం సరికాదని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓ)లను మినహాయించాలని ఆ సంఘ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పొన్నాడ రమేష్ కోరారు. ఆదివారం జిల్లా ఏఈఓ లతో సమావేశమై చర్చించారు. వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులను హేతుబద్ధీకరణ పేరుతో వారి యొక్క స్థాయిని తగ్గించాలని వ్యవసాయ శాఖ చేపడుతున్న చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘ సభ్యులు ఉమ్మడి వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు అందించినట్లు తెలియజేశారు. సచివాలయ వ్యవస్థలో రికార్డ్ అసిస్టెంట్ స్థాయిలో పనిచేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ తో సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ కలిగినటువంటి వ్యవసాయ విస్తరణ అధికారులను హేతుబద్ధీకరణ తో పనిచేసే విధంగా వ్యవసాయం ఉన్నతా ధికారులు చర్యలు చేపట్టడం సరికాదన్నారు. వ్యవసాయ శాఖలో సుమారు 12 సంవత్స రాల నుండి 30 సంవత్సరాలు అనుభవం కలిగిన విస్తరణ అధికారులను గ్రామ సేవా కేంద్రాలకు మినహాయించి మండలం లో క్లస్టర్ స్థాయిలో విస్తరణ కార్యక్రమాలను చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్య క్రమానికి జిల్లా అధ్యక్షుడు జే ఎరుక నాయుడు, కోశాధికారి జగదీశ్వర రావు లు మాట్లా డుతూ అనుభవం సీనియారిటీ ఉన్నవారి క్యాడర్ను ది గ్రేట్ చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ ఈ ఓ లకు సముచిత స్థానం కల్పించే అంతవరకు పోరా డుదా మని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బెంకిలి గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న సంగారు శ్యామ్ అనే పేద వ్యక్తికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన పలువురుతో పాటు కవిటి మండలం జగతి గ్రామానికి చెందిన రిటైర్డ్ డిఎస్‌పి సమ్మళ ప్రసాదరావు తదితరులు ఆదివారం వసూళ్ల చేసిన 42వేల రూపాయల రిలీఫ్ ఫండ్‌ను అందజేశారు. బాధితుడు శ్యామ్ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుత్తు పురుషోత్తం, పిరియా ధర్మేంద్ర, గుజ్జల శంకర్, షావుకారు ప్రేమ్‌కుమార్, బార్ల ప్రదీప్, బైరి కుమారస్వామి, విజయ్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల రాయుళ్లు అరెస్టు .. రూ.32,020 వేలు స్వాధీనం

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో తెప్పలవలస పంచాయతీ పరిధిలో నీలంపేటలో కోళ్ల పందేలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు జేఆర్‌పురం ఎస్ఐ చిరంజీవి తమ సిబ్బందితో దాడి చేసి ఆదివారం పట్టుకున్నారు. ఈ దాడిలో భాగంగా 8 ద్విచక్రవాహనాలు, 8 మొబైల్ ఫోన్‌లు, 14 కోడి కత్తులు స్వాధీనం చేసుకోగా, 9 మంది పందెం రాముళ్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్యసాయి యూనిటీ కప్ పేరిట క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర - టెక్కలి : శ్రీ సత్య సాయి బాబా వారి శత జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీ సత్య సాయి సంస్థల వారి ఆధ్వర్యంలో 'సత్యసాయి యూనిటీ కప్' పేరిట క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం టెక్కలి డిగ్రీ కళాశాల మైదానంలో క్వార్టర్ ఫైనల్ మరియు సెమీఫైనల్ మ్యాచులు నిర్వహించారు. ఈ పోటీలలో టెక్కలి,పలాస, సోంపేట, పాతపట్నం జోన్ల టీం లు క్వార్టర్ ఫైనల్ లో పాల్గొనగా, సెమీఫైనల్ మ్యాచ్ లో సోంపేట, పలాస టీం లు తలపడ్డాయి. ఇందులో పలాస టీం విజేతగా నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ పోటీలను జిల్లా స్టడీ సర్కిల్ ఇంచార్జ్ మార్పు నారాయణమూర్తి, యువజన విభాగం ఇన్‌చార్జి శివ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి ప్రశంసా పత్రాలు తో పాటు మెడల్ ను అందజేశారు. ఈ మ్యాచ్ లకు త్రినాధరావ, విజయకృష్ణ అంపైరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి తో పాటు జిల్లా స్పిరిచ్యువల్ ఇన్‌చార్జ్ అనాధ గుప్త, శివ, ఐటీ ఇన్‌చార్జ్ ప్రశాంత్, జయవర్ధన్, జగదీశ్వర రావు మాస్టర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందచేసిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో ఈదలవలస గ్రామానికి చెందిన కొండక వేంకటేష్ అనారోగ్యం బారినపడిన కారణంగా ఆయన కుటుంబానికి ప్రభుత్వం తోడుగా 62,470 రూపాయలు సి.యం.రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారునికి చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బొమ్మాళి బలరాం లొట్ల శీను ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూరాడవానిపేటలో విద్యుత్ మెయిన్ లైన్ మార్పిడి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయితీ, సూరాడవానిపేట గ్రామంలో విద్యుత్ లైన్ మార్చారు. రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశానుసారం జిల్లా మత్స్యకార నాయకులు సూరాడ ధనరాజు, సంతబొమ్మాళి మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు ఆద్వర్యంలో, విద్యుత్ లైన్ సూరాడవానిపేటలో విద్యుత్ మెయిన్ లైన్ ను మార్చినట్లు దనరాజు, రాయుడు తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారి శివకుమార్, జెఎల్‌ఎం హేమసుందర్ సమక్షంలో మార్చడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పిల్ల యంపల్ల చెంచయ్య, సూరిబాబు, అప్పలస్వామి, భువనరావు గ్రామ పెద్దలు సూరాడ హేమరావు, బైపల్లి లక్షుమయ్య, అప్పారావు, అప్పలకొండ, కామేష్, వామనమూర్తి పాల్గొన్నారు.